జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 6 | డిసెంబర్ | 2025 ♦ పేజీలు : 4



## పకడ్బందీగా పోలింగ్ సిబ్బంది
# రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్గడే కాళీచరణ్ సుదామ రావు
- పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న సాధారణ ఎన్నికల పరిశీలకులు




2లో...




# అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- విద్య, భద్రత, నైపుణ్యాభివృద్ధి కోసం ఆధునిక వసతులతో ప్రత్యేక స్కూల్ నిర్మాణం
- అంధ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాల ఏర్పాటు
- ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట ప్రాథమిక పాఠశాలలో

నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల ప్రత్యేక స్కూల్ నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక అంధుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహరీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, ఆర్కిటెక్చర్ ఆకృతిని విషయ నిర్ధారణతో మానిటర్ చేశారు. తరగతి గదులు,నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ పార్క్,సదుపాయాల నమూనా మ్యాప్ లు, డిజైన్ ఫోటోలను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితత్వంలో ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ


మిగతా 2 లో...

## ఆత్మ నిర్భర్ భారత్" ద్వారా స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ చేపట్టింది

- రక్షణ ఉత్పత్తి, ఎగుమతి ప్రమోషన్ విధానం (డిపిఈపిపి)-2020 వివరాలేంటి?

  దేశీయ తయారీదారులకు సబ్సిడీ ప్రోత్సాహకాలిస్తున్నారా

  రక్షణ సముపార్జన ప్రక్రియకు కేంద్రం ఏమైనా సవరణలు చేసిందా
- లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర సహాయ మంత్రి సంజయ్ సేథ్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తిని పెంచేందుకు ఎలాంటి కార్యాచరణను ఆచరిస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. రక్షణ ఉత్పత్తి, ఎగుమతి ప్రమోషన్ విధానం (డీపీఈపీపీ)–2020 వివరాలేంటని, దేశీయ తయారీదారులకు సబ్సిడీ, ప్రోత్సాహకాల గురించి, రక్షణ సముపార్జన ప్రక్రియకు కేంద్రం ఏమైనా సవరణలు చేసిందా వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. రక్షణ రంగంలో

మిగతా 2 లో...

## సైనిక అమర వీరుల కుటుంబాల కోసం
# ప్రతి పౌరుడు చేతులు కలపాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సైనిక సంక్షేమం కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ
- జిల్లా ప్రజలంతా ఉదారంగా సహకరించాలని పిలుపునిస్తూ.. ఫ్లాగ్ డే ఫండ్ కు తనవంతు విరాళం అందించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** మన దేశం నేడు శాంతి, భద్రతలతో ముందుకు సాగుతున్నదంటే, అది సైనికుల త్యాగం వల్లే సాధ్యమవుతుందని, సైనిక అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం మనందరి నైతిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాల

మిగతా 2 లో...

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి.

- ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి
- కూసుమంచి సీఐ సంజీవ్



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 5, ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికలు తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఖమ్మం ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి కూసుమంచి సీఐ సంజీవ్ పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో ఎన్నికల సందర్భంగా యువత ఎలాంటి

మిగతా 2 లో...

## తహసిల్దార్ లూథర్ విల్సన్ ముందు అభ్యర్థులు బైండవర్

- కూచిపూడి ఎస్సై జగదీష్ పర్యవేక్షణలో చర్యలు



**తిరుమలయపాలెం, డిసెంబర్ 5, ప్రజాజ్యోతి:** తిరుమలయపాలెం మండల వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులను తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు బైండవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్ పాల్గొని ఎలక్షన్ నియమావళిని అభ్యర్థులకు వివరించారు. ఎలక్షన్ నియమావళిని ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఘర్షణలు, ఉద్రిక్తతలు, చట్టవ్యతిరేక చర్యలు చోటు చేసుకోకుండా చూడాలని తహసిల్దార్ లూథర్ విల్సన్ హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని ఎన్నికలకచ్చితంగా పాటించాలని, నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థుల ప్రతి ఒక్కరి కార్యకలాపాలపై పోలీసులు నిఘా ఉంచుతారని, ప్రజలు శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలని అధికారులు కోరారు.

## కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ చేపట్టింది

(మొదటి పేజీ తరువాయి...)

స్వావలంబన దిశగా కొన్నేళ్లుగా కేంద్రం చర్యలు దేశ రక్షణ పరికరాల తయారీలో స్వదేశీ రూపకల్పన,పరిశోధనాభివృద్ధిని ప్రోత్సహించేందుకు గత కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారం ద్వారా స్వదేశీ ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ తెలిపారు. రక్షణ సముపార్జన విధానం (డీఏపీ)-2020 కింద మనదేశ వనరులకు, ఐడిడిఎం రూపొందించిన వాటికే ప్రాధాన్యమిస్తున్నామని పేర్కొన్నారు.509 సేవలు, 5,012 వస్తువులతో స్వదేశీకరణ జాబితా మొత్తం 509 సేవల అంశాలు, 5,012 వస్తువులతో కూడిన ఐదు సానుకూల స్వదేశీకరణ జాబితాలతో పరిమితికి మించి దిగుమతులపై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు. స్వదేశీకరణను ప్రోత్సహించడానికి లైసెన్సింగ్ విధానాన్ని, ప్రభుత్వ మార్గంలో 100 శాతం వరకు ఎఫ్ డీఐని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని సరళీకరించి, మన సూక్ష్మ, చిన్న మరి మధ్య తరహా సంస్థలు( ఎంఎస్ఎం ఈ) పాల్గొని ఐడెక్స్ పథకాలతో డిఫెన్స్ ఎక్సలెన్స్ ఆవిష్కరణలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.రెండు రక్షణ పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు,ఆర్థిక సహాయ నిధి సౌలభ్యం. దేశంలో రక్షణ తయారీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉత్తరప్రదేశ్,తమిళనాడు రాష్ట్రాల్లో రెండు రక్షణ పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. లైసెన్సింగ్ అగ్రిమెంట్ ఫర్ ట్రాన్స్ఫర్ ఆఫ్ టెక్నాలజీ,డెవలప్మెంట్ కం ప్రొడక్షన్ పార్ట్నర్ ( డిసిపిపీ ) ద్వారా డిఆర్డిఓ అభివృద్ధి చేసిన టెక్నాలజీని పరిశ్రమలకు బదిలీ చేస్తున్నామని, భారతీయ పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందించే టెక్నాలజీ డెవలప్మెంట్ నిధి (టీడిఎఫ్)ని ప్రారంభించామని,డి ఆర్ డి ఓ వెబ్ సైట్ లోని పేటెంట్ల వివరాలను పరిశ్రమల్లో వినియోగానికి ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. రక్షణ ఉత్పత్తి ,ఎగుమతి ప్రోత్సాహక విధానం (డీపిఈపిపీ)-2020 ముసాయిదా దశలోనే ఉందని, స్వదేశీకరణను ప్రోత్సహించేందుకు రక్షణ సమపార్జన విధానం (డిఎపి)ని ఎప్పటికప్పుడు సవరించుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు వివరించారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి.

(మొదటి పేజీ తరువాయి...)

కవ్వింపు చర్యలకు పాల్పడకుండా ఉండాలని ఆయన కోరారు మండలంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీల నాయకులు అంతా పోలీసులకు సహకరించి ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకోవాలని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఎన్నికలు పూర్తయ్యే వరకు మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గ్రామపంచాయతీలలో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు గెలుపు ఓటమిలు సహజమని ప్రతి ఒక్కరు గెలిచిన ఓడిన సహనంతో ప్రశాంతంగా ఉండాలని ప్రజలను రెచ్చగొడుతూ గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం రూరల్ ఏ సి పి తిరుపతిరెడ్డి కూసుమంచి సీఐ సంజీవ్ అన్నారు. కొందరు రాజకీయ నాయకులు వాట్సాప్ గ్రూపు లలో ఒకరిపై మరొకరు అనిచిత వ్యాఖ్యలు చేసుకుంటున్నారని అలాంటి రెచ్చగొట్టే మెసేజ్లు పెట్టడం ద్వారా తీవ్ర ఘర్షణలకు పాల్పడే అవకాశం ఉందని ఎన్నికల సమయంలో అలాంటి పోస్టులు పెట్టడం ద్వారా గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యత అవుతాడని సంబంధిత వ్యక్తులపై గ్రూప్ అడ్మిన్ పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కూసుమంచి సీఐ సంజీవ్, స్థానిక ఎస్ ఐ కూచిపూడి జగదీష్, అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ పి హరీష్, కానిస్టేబుల్ వీరస్వామి, సర్దార్ సింగ్, వెంకట్, రాంబాబు, మల్సూర్, హోంగార్డు బుర్ర వెంకన్న వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అంధుల విద్యా అవకాశం దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ, పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల అంతటా టాక్టైల్ పాత్ లు, గైడింగ్ రైలింగ్స్, రఫ్-సర్ఫేస్ మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. హైదరాబాద్ లాంటి ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్ లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన నైపుణ్యం, కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్ ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్ వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా వాతావరణం ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకుండా చైల్ట్-సేఫ్ స్విచ్ లు, హై క్వాలిటీ వైరింగ్, అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు.అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు వినియోగించాలన్నారు. అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలువాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆశాభావం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేసామని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు అన్నారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించి మండలాల వారీగా సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు.200 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 1 ఓపిఓ , 201 నుండి 400 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 2 ఓపిఓలు, 401 నుండి 650 ఓటర్ల వరకు ఉన్న పోలింగ్ కేంద్రాలకు 1 పిఓ, 3 ఓపిఓ లతో బృందాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించు కునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని, మొదటి విడతకు మొత్తం 1582 బృందాలను సిద్ధం చేశామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 20 శాతం సిబ్బంది రిజర్వ్ కలిపి 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను నియమించామని తెలిపారు.235 పోలింగ్ కేంద్రాలలో ఉన్న 1740 పోలింగ్ స్టేషన్ లలో మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైనిక అమర వీరుల కుటుంబాల కోసం ప్రతి పౌరుడు చేతులు కలపాలి

(మొదటి పేజీ తరువాయి...)

సంక్షేమం కోసం సేకరించే సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా కలెక్టర్, దేశభక్తి చిహ్నమైన రిబ్బన్ ఫ్లాగ్ ను స్వీకరించి తన వంతు విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేస్తున్న సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం నిర్వహించే ఫ్లాగ్ డే ఫండ్ సేకరణకు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని అన్నారు.సైనికులు దేశం కోసం ప్రాణాలను అర్పించినప్పుడు, కుటుంబాలు కష్టాల్లో పడకుండా చూడటం ప్రతి పౌరుడి కర్తవ్యమూ కావాలన్నారు.మనం ఇచ్చే చిన్న సహాయం ఒక సైనికుని కుటుంబానికి ఆశగా మారుతుందని, సామర్థ్యాన్ని బట్టి ఎంతైనా ఈ నిధికి అందించాలని కోరారు.సాయుధ దళాల పతాక దినోత్సవం నిధి పూర్తిగా అమరవీరుల కుటుంబాలు, విధి నిర్వహణలో గాయపడ్డ జవాన్లు, వికలాంగులైన రిటైర్డ్ సైనికులు, వృద్ధ సైనికుల సంక్షేమ కార్యక్రమాలకు పారదర్శకంగా వినియోగించబడతాయని తెలిపారు. విద్యా, వైద్య సహాయం, పింఛన్లు, పునరావాస చర్యలు మొదలైన కార్యక్రమాల్లో ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తాయి అని కలెక్టర్ వివరించారు.జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, వ్యాపారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సాధారణ ప్రజలు ఫ్లాగ్ డే ఫండ్ కార్యక్రమానికి విస్తృతంగా సహకరించాలని కోరారు. గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.అమరవీరుల కుటుంబాల కోసం అందించే సహాయం ఎప్పటికీ మరువలేని సేవ అని, ఇది మనం అందించే వారి త్యాగానికి కృతజ్ఞత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి యం. చంద్రశేఖర్, ఇసిహెచ్ఎస్ ఓఐసి వింగ్ కమాండర్ సురేంద్ర, ఎస్.అనూష, కళావాసు, వీరబాబు, సాయికుమార్ మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షులు సుభాని, కృష్ణమూర్తి, మాజీ సైనికులు గోపాల రావు, ఎస్ యం అరుణ్, హనుమంత రావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు బొడ్డు భిక్షం

- కేసులు,నిర్బంధాలు ఎదురైన ఎర్రజెండాను వీడని వీరుడు
- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** జీవితాంతం అభ్యుదయ భావాలతో పనిచేసిన బొడ్డు భిక్షం ఆదర్శప్రాయుడని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.మండలంలోని మంగళగూడెం గ్రామంలో ఈనెల ఒకటవ తేదీన అనారోగ్యంతో మరణించిన బొడ్డు భిక్షం చిత్రపటానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు శుక్రవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భిక్షం కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం సీపీఎం సీనియర్ నాయకులు కొప్పుల రామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ...మంగళ గూడెం గ్రామ అభివృద్ధికి నిరంతరం విశేష కృషి చేసిన మహనీయుడు బొడ్డు బిక్షం అన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వంలో క్రాంతి పథకంలో భాగంగా 30% నిధులు గ్రామం నుంచి,70% నిధులు ప్రభుత్వం నుంచి కేటాయించే పద్ధతి ఉండటంతో ప్రజల నుంచి చందాలు వసూలు చేసి తీర్థాల బ్రిడ్జి నిర్మించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన వ్యక్తి బిక్షమన్నారు.తీర్థాల బ్రిడ్జి నిర్మించడంతో మంగళ గూడెం,పోలిశెట్టి గూడెం,మద్దివారిగూడెంతో పాటు పలు తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.మంగళ గూడెం గ్రామంలో పాఠశాలను,హై స్కూల్ గా అప్డేట్ చేసేందుకు భిక్షం చేసిన కృషి మరువలేనిదన్నారు.తీర్థాల మేజర్ పంచాయతీని కాంగ్రెస్ చేతుల్లో నుంచి వామపక్షాలు గెలుచుకోవడంలో బిక్షం కృషి అమోఘం అన్నారు.మంగళ గూడెం ప్రాంతంలో కూలీ పోరాటాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించాడని తెలిపారు.పెత్తందారులను వ్యతిరేకించడంతో అనేక కేసులు బనాయించి,పోలీసులతో చిత్రహింసలు పెట్టించిన కూడా ఎర్రజెండాను వీడని వీరుడు,మార్క్సిజం పట్ల అంచలంచల విశ్వాసం కల వ్యక్తి అన్నారు.సిపిఐ (ఎంఎల్)న్యూ డేమోక్రసీ విధానాలు నచ్చకపోవడం,నాయకత్వం నిరంకుశ పోకడల వలన 2005 సంవత్సరంలో సీపీఎం పార్టీలో చేరి అప్పటినుంచి సీపీఎంలో క్రియాశీలకంగా పని చేశారన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం రూరల్ మండల,పాలేరు డివిజన్ స్థాయిలో పనిచేసాడని తెలిపారు.అలాగే ఎన్నారం నీటి సంఘం సభ్యుడిగా పని చేశాడన్నారు.భిక్షం ఆశయ సాధనకు



మంగళ గూడెం యువత కృషి చేయాలని కోరారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ సభలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్,మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్,సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,సీపీఎం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,వడ్లమూడి నాగేశ్వరరావు, కొప్పుల ఉపేందర్,ఏపూరి లింగయ్య,పాలాది నారాయణ,నర్రా కిషన్,పోలూరి శ్రీనివాసరావు,యండపల్లి ఉపేందర్,రవి తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నాలి

- మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర



**ముదిగొండ, డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో ఈరోజు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర రైతులకు పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కల్పించారు. వరి, పత్తి పంటల కోత అనంతరం మిగిలే అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి కూడా తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.అవశేషాలు కాల్చడం వల్ల పంటలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడం, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరగడం వంటి అనేక నష్టాలు చోటు చేసుకుంటాయని హెచ్చరించారు. గ్రామాల్లో చాలా సందర్భాల్లో అవశేషాల కాల్చివేత కారణంగా భారీ అగ్ని ప్రమాదాలు సంభవించి విలువైన ఆస్తులు, మూగజీవాలు నష్టపోయిన ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. ఎక్కువ వేడి తగలడంతో భూమి నత్రజని, బాస్వరం వంటి అవసరమైన పోషకాలను కోల్పోతుందని వివరించారు.అవశేషాలు నేలలో కలియదున్నితే సేంద్రియ కర్బన శాతం పెరిగి పంట దిగుబడులు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. దుక్కిదున్నే సమయంలో సూపర్ ఫాస్ఫేట్ చల్లితే రెండు వారాల్లో అవశేషాలు పూర్తిగా మురిగి పోషకాలుగా మారుతాయని, ఫలితంగా డీఏపీ వినియోగం సగానికి తగ్గవచ్చని పేర్కొన్నారు. ఎకరాకు దాదాపు ఒక టన్ను సమానమైన ఎరువు రూపంలో భూమికి పోషకాలు అందుతాయని తెలియజేశారు. కలియదున్నిన అవశేషాల ద్వారా మొక్కలకు అదనంగా నత్రజని, పాస్ఫరస్ లభించడంతో పాటు జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం వంటి సూక్ష్మ ధాతువులు కూడా చేరతాయని అన్నారు. నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి పంటలు ఎండను తట్టుకునే శక్తి పొందుతాయని వివరించారు.అన్నదాతలందరూ పంట అవశేషాలు కాల్చకుండా తప్పనిసరిగా నేలలో కలియదున్నే పద్ధతిని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా, రైతులు గుండు రామారావు, లక్ష్మీకాంత్, మొక్క నరసింహారావు, కాసయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలి

- మధిర సీఐ మధు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**సర్పంచ్ పదవులకు పోటీ చేసే అభ్యర్థులు మైకు పర్మిషన్ కోసం మీ సేవలో వ చలానా చెల్లించి తహసీల్దార్ కార్యాలయంలో అందజేసి పోలీస్ ద్వారా ఎన్వోసీ తీసుకోవాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి మాత్రమే ప్రచారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రచారం చేసుకోవలెను. అలాగే మీటింగు లు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల లోపలనే ముగించవలెను. ప్రచారానికి ఉపయోగించే వెహికల్స్ పక్కాగా రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న వాటినే ఉపయోగించవలెను. ప్రచారం చేసే మైకు పలు దేవాలయాల దగ్గర, కోర్టుల దగ్గర, 100 మీటర్ల దూరంలో ప్రచారం నిర్వహించవలెను. ప్రభుత్వం నుండి వేతనం తీసుకునే ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తప్పవు అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయలు తీసుకువెళ్లొద్దన్నారు. ఏదైనా అవసరం ఉండి డబ్బులు తీసుకెళితే వాటికి సరిపడా పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కాకర్లపల్లి సర్పంచ్ చల్లారి నామినేషన్

- కాంగ్రెస్,టిడిపి పొత్తుతో అభ్యర్థిగా చల్లారి
- పక్కా గెలుపు డాక్టర్ మట్టా






**సత్తుపల్లి డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)**కాకర్లపల్లి గ్రామ ప ంచాయ తీ సర్పంచ్ అభ్యర్థి మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, మాజీ కోపరేటివ్ అధ్యక్షుడు చల్లారి వెంకటేశ్వరరావు ను ఆ గ్రామస్తులు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఆయన నామినేషన్ భారీ ర్యాలీతో తెలంగాణ రాష్ట్ర సీనియ ర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేసి నామినేషన్ దాఖలు చేశారు. విచిత్రం ఏమిటంటే కాంగ్రెస్,తెలుగుదేశం కలిసి బలపరిచిన అభ్యర్థి కావటం ఆయన అదృష్టం. ఇరు పార్టీలు కలిసి ఆయనను ఎన్నుకోవడం పట్ల కచ్చితంగా గెలుపు ఆయనదేనని కాకర్లప ల్లి గ్రామంలో ఒక హాట్ టాపిక్ గా మారింది. గతంలో కూడా ఆయన ఒకసారి ఎంపీపీగా, రెండుసార్లు సర్పంచులుగా, ఒకసారి కోపరేటివ్ అధ్యక్షుడిగా పనిచేసే ప్రజలకు ఎంతో సేవలు చేసి ఉన్నారు. అందరికీ మంచి చేసే వ్యక్తి సర్పంచిగా ఉంటే ఆ గ్రామపంచాయతీ అభివృద్ధిలో ముందు ఉంటుందనే ఉద్దేశం తో ఆయనకు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేపించారు. ఈ సందర్భంగా చల్లారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాం లో ప్రజలకు ఎన్నో సేవలు చేశానని,జలగం సాగర్ చెరువు ఏర్పాటు చేపించి రైతులకు సాగునీరు అందజేశానని, క్రాంతి పథకంలో బోర్లు,మోటర్లు, రోడ్డు లు ఏర్పాటు చేశానని, కాకర్లపల్లి లో పాఠశాలకు ఇబ్బంది అవుతుండటంతో గ్రామస్తుల సహాయ, సహకారాలతో స్థలం కొని 10వ తరగతి ఏర్పాటు చేసి చిన్నారులు చదువుకోటానికి మంచి అవకాశం కల్పించామని అన్నారు. బేతుపల్లి చెరువుకు లిఫ్ట్ సిస్టం పెట్టించిన ఘనత ఆ కాలంలో నాకే దక్కిందని అన్నారు. అధిష్టానం గ్రామస్తులు ఇరు పార్టీలు నన్ను ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తానని, స్వార్థం లేకుండా ప్రతి ఒక్కరికి ఏ ఇబ్బంది లేకుండా చూసుకుంటానని, ప్రజా పాలన అందించి,అందరికీ సమచిత న్యాయం కల్పిస్తానని, ఎవరికి ఇబ్బంది రాకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. గ్రామస్తులందరూ గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరారు.

## సమన్వయంతో ప్రతి ఒక్కరూ ఉండాలి

- సిసిఆర్బి ఎసిపి సాంబరాజు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు అన్నారు.బోనకల్లు మండలంలో నామినేషన్ వేసిన సర్పంచ్, వార్డ్ సభ్యులతో బోనకల్లులో సమావేశం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని,స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్క ఓటర్ హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియేగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడానికి పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు.సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించి సమన్వయంతో ప్రతి ఒక్కరు ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన ఏసీపీ వసుంధర యాదవ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేపల్లెవాడ,తూతక్కలింగన్నపేట,గార్ల ఒడ్డు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- కష్టపడితేనే ఫలితాలు వస్తాయి
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ స్పష్టం చేశారు.శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ ప్రతిపక్షాలు తమ ఉనికి కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేయాలని నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు.గ్రామాల్లో కాంగ్రెస్ బలంగా ఉండాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికలతోనే పునాది పడాలని అన్నారు. బ్లాక్ స్థాయిలో పనిచేసే నాయకులను కార్యకర్తలను జిల్లా నాయకత్వం,మంత్రులు గమనిస్తున్నారని కష్టపడన నాయకుల్ని,కార్యకర్తలని తప్పకుండా గుర్తిస్తారని అన్నారు.మొదటి విడతలో పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా ను గుర్తించి ఓట్లు కూడా రాబట్టాలని సూచించారు.అదేవిధంగా రెండవ,మూడవ విడత పోలింగ్ జరిగే నియోజకవర్గాల్లో లోకల్ గా చర్చలు జరుపుకొని ఏకగ్రీవాలకు ప్రాధాన్యత నివ్వాలని అందుకు జిల్లా నాయకత్వ సహాయ సహకారాలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు.అదేవిధంగా అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు టిపిసిసి ఆదేశానుసారం గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు మండలాల్లో మండల అధ్యక్షులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని విజ్ఞప్తి చేశారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్



**వేంసూరు,నవంబర్ 5 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. వెంసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేంసూరు, మర్లపాడు, వెంకటాపురం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు.

## ప్రపంచ నేల దినోత్సవం

- ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం ఆరోగ్యకరమైన నేలలు



**కల్లూరు డిసెంబర్ 05 ప్రజా జ్యోతి**కల్లూరు మండల కేంద్రంలోని చంద్రుపట్ల గ్రామంలో డిసెంబర్ 5న ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా కోరమండల్ మార్కెటింగ్ ఆఫీసర్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పర్యావరణ పరిరక్షణ మరియు రసాయన ఎరువులు వాడటం లో భూసారం తగ్గుదలకు రైతుల పాటించవలసిన సూచన చేశారు. రసాయన ఎరువుల వాడకం కం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంతో రైతులు భూ సారాన్ని నేల ప్రాముఖ్యతను పరీక్షించాలని అన్నారు. కోరమండల్ అగ్రనమిస్ట్ నిఖిలేశ్వర్ మాట్లాడుతూ కల్లూరు మండలంలో భూ పరీక్షల ద్వారా భూసార పరీక్షలు రైతులకు ఉచితంగా చేసి భూమి కర్బన శాతాన్ని పరీక్షలు చేస్తామన్నారు. పెరుమ ళ్ళ కిరణ్ రైతులు సుధాకర్ జయరాజు నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కోత, కుట్టు లేని వేసేక్టమి ఆపరేషన్ చేసిన డా. రమేష్



**కల్లూరు డిసెంబర్ 05 ప్రజా జ్యోతి**కమీషనర్, ఆరోగ్య,కుటుంబ సంక్షేమం, డైరెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో మగవారి భాగస్వామ్యం పెంచాలనే ఉద్దేశ్యంతో కల్లూరు డివిజన్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. ప్రదీప్ బాబు ఆధ్వర్యంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. నవ్య కాంత్ లంకాసాగర్ పరిధిలోని తెలగవరం సబ్ సెంటర్ నుంచి వచ్చిన వ్యక్తికి కోత కుట్టు లేని వేసేక్టమి ఆపరేషన్ చేసి 2 గంటల్లో సురక్షితంగా ఇంటికి పంపారు. జిల్లాలో ఎక్కడైనా సరే మగవారు ఆపరేషన్ కోసం సిద్ధంగా వుంటే స్పెషలిస్ట్ డాక్టర్లచే పూర్తిగా ఉచితంగా, సురక్షితమైన కొత్త కుట్టు లేని వాసేక్టమి ఆపరేషన్ చేయడానికి స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో వున్నారని కల్లూరు డివిజన్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. ప్రదీప్ బాబు తెలిపారు. కుటుంబంలో స్త్రీల మానసిక శారీరక ఉపశమనం కోసం బాధ్యతలను మగవారు పంచుకొని కుటుంబ మనుగడకోసం, సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని, అతి సులువైన,సురక్షితమైన, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని, మగవారి పటిమకు ఇబ్బంది కాని వేసేక్టమి ఆపరేషన్ చేయించుకోవాలని పిలుపు నిచ్చారు. ఏరియా హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడేటి స్వాతి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుడేటి స్వాతి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి గుడేటి స్వాతి కి మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారాన్ని నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ దూకుంట్ల పుల్లారావు, మాజీ సర్పంచ్ లు మొగిలి అప్పారావు, గుర్రాల పుల్లారెడ్డి, మండల సీనియర్ నాయకులు బుర్రా నారాయణ, కోటపాటి తిరుమలరావు, కోటపాటి రామకృష్ణ, తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# కల్లూరు మండలంలో కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థులు ఉత్సాహాన్ని నింపిన డాక్టర్ మట్ట

- మట్టా కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు







**కల్లూరు డిసెంబర్ 05 ప్రజా జ్యోతి**

కల్లూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచుల లో ఉత్సాహాన్ని నింపిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్. శుక్రవారం కల్లూరు మండలంలో స్థానిక ఎన్నికల నామినేషన్లు ఆఖరి ఘట్టంలో నామినేషన్ల ప్రక్రియ రాత్రి 11:40 సమయం అయిన అభ్యర్థులు నామినేషన్ వేస్తూనే ఉన్నారు. గత రెండు రోజుల నుండి స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేస్తున్న అభ్యర్థులు సతమతమవుతున్న తరుణంలో కల్లూరు మండలానికి తనదైన శైలిలో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుల అభ్యర్థులకు ఉత్సాహాన్ని నింపారు. శుక్రవారం కల్లూరు మండలంలో లింగాల, చెన్నూరు, చిన్న కోరుకొండి, పోలింగ్ కేంద్రాల వద్ద డాక్టర్ మట్ట సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్ల ను కలుసుకొని ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మట్ట మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజా పాలనలో ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను చేపట్టి నిరుపేదల గుండెలు కాంగ్రెస్ పార్టీ యొక్క బలాన్ని చేకూరుస్తాయి. ఇండ్లలో హాయిగా నిద్రిస్ రాష్ట్ర కాంగ్రెస రానున్న కాలంలో ప్రతి ఒక్క నిరుపేదల కు రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ గృహాలను ప్రతి కుటుంబానికి అందిస్తామని కల్లూరు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ జయకేతనం ఎగర వేయాలని సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో అన్ని గ్రామాలకు వెళ్లి ఇంటింటి ప్రచారాలను చేపట్టి ప్రచారాన్ని జోరు పెంచాలని కార్యకర్తలకు సూచించారు.ఉత్సాహాన్ని. మండల పరిధిలోని చిన్న కోరుకొండి లింగాల గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బీరవల్లి దిద్దాలు అలియాస్( యోహాన్) ఎర్ర బోయిన పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోర్టు అర్జున్ రావు, చెన్నూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శిరసాని జమలయ్య, చిన్న కోరుకొండి గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బూదాటి గీత అభ్యర్థులను కలుసుకొని ప్రచారాన్ని వేగవంతం చేయాలని ప్రజలతో మమేకం అవ్వాలని సర్పంచులకు వార్డు మెంబర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పసుమర్తి చంద్రావు, ఏనుగు సత్యం బాబు, మోహన్ రావు, కె.వి.ఆర్ చౌదరి, వంశీకృష్ణ, బీరవల్లి మాధవ్ బూదాటి నారప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ కిరాణం శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం స్థానిక బడ్జెట్ హోటల్ లో చాంబర్ ఆఫ్ కామర్స్,కిరాణం శాఖ ఆధ్వర్యంలో గత కొంత కాలం నుండి కిరాణం శాఖ కి ఉన్నటువంటి సమస్యలపై జరిగిన అవగాహన సదస్సుకు మున్సిపల్ మేయర్ పూనకొల్లు నీరజ,మున్సిపల్ అధికారులు మరియు కార్పొరేటర్ శ్రీ కమర్తపు మురళి పాల్గొన్నారు.ఈ సమావేశం నందు ప్యాకింగ్ కవర్స్ 120 మైక్రో గ్రేడ్ ప్యాకింగ్ కవర్స్ మాత్రమే వాడాలని అదేవిధంగా ఇప్పటివరకు ఉన్నటువంటి సరుకును త్వరగా ఖాళీ చేయవలసిందిగా తెలియజేసినారు ప్యాకింగ్ కవర్స్ పై వేసినటువంటి చలానాలను మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి నివృతి చేస్తామని తెలియజేసినారు అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ విధానంలో ఉన్నటువంటి సమస్యలపై చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీస్ మరియు కిరాణం శాఖ సభ్యులు తెలియజేసిన సమస్యలకు మున్సిపల్ మేయర్ సానుకూలంగా స్పందించినారు అట్టి సమస్యలను మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు,ఈ సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గ సభ్యులు అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి సోమ నరసింహారావు జీ వై నరేష్ ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు బి ఎన్ సెంట్రల్ ఈసీ సభ్యులు మాటేటి కిరణ్ కుమార్,రాయపూడి రవికుమార్, సుకాసి శేషగిరిరావు,పొట్ల రామనాథం,కిరాణం శాఖ అధ్యక్షులు కుంకిమళ్ళ విశ్వనాథం కార్యదర్శి మంకాల మల్లేశ్వర్ జనరల్ కార్యవర్గ సభ్యులు శ్రీ అరవపల్లి నవీన్ కుమార్, కిరాణం జాగిరి మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి వజ్రపు చక్రపాణి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మూడవ రోజు నామినేషన్ జోరు



**వేంసూరు :నవంబర్ 5 ప్రజాజ్యోతి** మండలంలో మూడవరోజు కూడా నామినేషన్ జోరు నడిచింది సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపర్తి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా సుమారు మూడు కిలోమీటర్లు మేరకు వందలాదిమంది ప్రజలు కాలినడకన తరలివచ్చి తమ ప్రేమను చాటుకున్నారు. కేజీ మల్లేల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కారుమంచి రజని ప్రసాద్ (కెపి )బిరాపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన రావూరి జయరాం భీమవరం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వంట్లా కృష్ణార్జునరావు(చంటి ) కల్లూరు గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కొప్పుల వసంత లక్ష్మీ చౌడవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నాగ మహాలక్షి చౌడవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అంజమ్మ వేంసూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఎండి ఫక్రుద్దీన్లిం గపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సింగపోగు కేశవరావు వేంసూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన ఎండి ఫక్రుద్దీన్ రామన్నపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జంజునూరి కృష్ణకుమారి యర్రగుంట ఏకగ్రీవంఎర్రగుంట గ్రామపంచాయతీ నుంచి చిలక వసంతం సర్పంచ్ అభ్యర్థిగా ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవం కానుంది.పల్లెవాడ పల్లెవాడ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అనుకున్నప్పటికి, నామినేషన్లు చివరి రోజు అయిన శుక్రవారం రావూరి రమాదేవి నామినేషన్ వేశారు. వేంసూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీటీసీ సభ్యులు నాయుడు వెంకటేశ్వరరావు నామినేషన్ వేశారు. వెంకటాపురం సర్పంచ్ అభ్యర్థిగా సాధు సుమలత, శారద వేరువేరుగా నామినేషన్ వేశారు.